క్లుప్తంగా

మద్యం పట్టివేత

రామగిరి(నల్లగొండ): నెల్లూరుకు చెందిన మద్యం వ్యాపారి మాచేపల్లి మాల్యాద్రి కేతేపల్లికి చెందిన వంగూరి కరుణాకర్‌కు చెందిన బొలేరో వాహనంలో రూ. 2,67,620 విలువ గల మద్యాన్ని నెల్లూరుకు తరలిస్తుండగా తిప్పర్తిలో నిర్వహించిన తనిఖీల్లో పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు మాచేపల్లి మాల్యాద్రి, వంగూరి కరుణాకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

జాతీయ యోగాసన శిక్షణ పూర్తి చేసుకున్న శ్రీనివాస్

రామగిరి(నల్లగొండ): నల్లగొండకు చెందిన రాయనబోయిన శ్రీనివాస్ జాతీయ యోగాసన జడ్జెస్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. పంజాబ్‌లోని పాటియాలా నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో జాతీయ యోగాసన జడ్జెస్ శిక్షణ శిబిరంలో శ్రీనివాస్ లెవల్ 2 శిక్షణ పూర్తి చేశారు. ఈమేరకు తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రావు, సెక్రటరీ జనరల్ కృపాకర్ శనివారం ఆయనను స్థానికంగా అభినందించారు.

నిబంధనలు పాటించకుంటే కేసులు

మునుగోడు: ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఇద్దరు, ముగ్గురు కంటే ఎక్కువగా గుమికూడొద్దని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎలాంటి ప్రచారం చేయొద్దని తెలిపారు.

సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నల్లగొండ టూటౌన్: నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి కోరారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 11వ, 44వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ ఏరుకొండ హరి, రేవల్లి కిరణ్, సోమగాని దినేష్‌గౌడ్, యాదగిరి, నరేష్, వెంకట్, ఓంప్రకాష్, నగేష్, శివ పాల్గొన్నారు.

పదవికి రాజీనామా

కట్టంగూర్: కట్టంగూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఊట్కూరు ఏడుకొండలు శనివారం విలేకరులకు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఒంటెద్దు పోకడ కారణంగా తాను రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు ఘన విజయాన్ని అందించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘన విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే వీరేశం కోరారు. భువనగిరి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. శనివారం కేతేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చెరువులో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ బొజ్జ సుందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ఎ.మహేందర్ రెడ్డి, జటంగి వెంకటనర్సయ్య, బీరం జాన్‌రెడ్డి, కోట పుల్లయ్య, గుత్త మాధవరెడ్డి, ఎ.నాగచారి, మట్టి సాల్మన్, ఎ.వీరాచారి, బయ్య ముత్తయ్య, ఎన్.మంగమ్మ, జటంగి ముత్తమ్మ పాల్గొన్నారు.

చిట్యాలలో ఇంటింటి ప్రచారం

చిట్యాల: భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా చిట్యాల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో శనివారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని నేరడ గ్రామంలో టీపీసీసీ నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి ఉపాధి హామీల కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఉరుమడ్ల గ్రామంలో పలువురు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమాల్లో నాయకులు కోనేటి యాదగిరి, పోలగోని స్వామి, పల్లపు బుద్దుడు, దుబ్బాక రజనికాంత్‌రెడ్డి, దుబ్బాక జితెందర్‌రెడ్డి, చిరబోయిన క్రిష్ణయ్య, మిర్యాల నరేష్, చెరుకు సైదులు, పట్ల జనార్దన్, వర్కాల గాలీబ్, వడ్డెపల్లి భిక్షం పాల్గొన్నారు.



కేతేపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చండూరులో బైక్ ర్యాలీ

చండూరు: చండూరు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, మిత్ర పక్షమైన సీపీఐ నాయకులతో కలిసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం చండూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకుడు కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్లు కొ్రైడ్డి యాదయ్య, మంచుకొండ కీర్తి సంజయ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశ్, కలిమికొండ జనార్దన్, సీపీఐ నాయకుడు దోటి వెంకన్న, బెల్లంకొండ శేఖర్, నల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో బైక్ ర్యాలీ

మర్రిగూడ: భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాస చంద్రశేఖర్, పాల్వాయి అనిల్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, బేత వెంకటేష్, పానుగోటి శేఖర్, వీరమళ్ల లోకేష్‌గౌడ్, పగడాల లింగయ్య, రమావత్ శ్రీనునాయక్, పల్లె యాదయ్య, పగడాల యాదయ్య, గౌర్రె నరసింహా, మాదగోని శ్రీనివాస్, గొట్టిముక్కల దేవేందర్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని కాంగ్రెస్

చిట్యాల: రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం చిట్యాలలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు గొదుమగడ్డ జలందర్‌రెడ్డి, పోల్లేపల్లి సత్యనారాయణ, జెర్రూం ప్రసాద్, ఆవుల ఆంజనేయులు, జిట్ట కృష్ణ, బొల్గూరి సైదులు, ఆగు అశోక్, జిట్ట శేఖర్, మీసాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

చండూరు(గట్టుప్పల్): బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం గట్టుప్పల్ మండల కేంద్రంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అవ్వారి శ్రీనివాస్, చెరిపల్లి భాస్కర్, పున్న కిషోర్, కర్నాటి అబ్బయ్య, జూలూరి పురుషోత్తం, మోదుగు శంకర్ రెడ్డి, కర్నాటి వెంకటేశం, జలాలుద్దీన్, పెదగాని శ్రీను, జగన్, గజవెల్లి లక్ష్మయ్య, నేలంటి వెంకటేశం పాల్గొన్నారు.



చిట్యాలలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కేతేపల్లి: భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా కేతేపల్లి మండలంలోని ఇనుపాముల, భీమారం, గుడివాడ, కేతేపల్లి, చీకటిగూడెం గ్రామాల్లో శనివారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్, నాయకులు చిమట వెంకన్న, కట్ట శ్రవణ్, మీసాల రాగ్ని, కోట పూర్ణచందరావు, కోట ముత్తయ్య, ఎస్.బాలకృష్ణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం



నల్లగొండలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్‌గౌడ్



కౌన్సిలర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నల్లగొండ: కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం నల్లగొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, కౌన్సిలర్ పున్న గణేష్, అశోక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్, కాంగ్రెస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప, మారగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నల్లగొండ: ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం 21వ వార్డులో కౌన్సిలర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికుందూరు రఘువీర్‌రెడ్డికి ఓటు వేయాలని నల్లగొండ మండలంలోని ముషంపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ బీరం స్వాతి కోరారు. శనివారం గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు.

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నల్లగొండ: నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు దళితులంతా ఏకం కావాలని ఉమ్మడి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పెరిక అంజయ్య, ఊట్కూర్ మహేష్, పెరిక చిట్టిబాబు, చిరుమర్తి శ్రీను పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన బీజేపీ

కనగల్: కేంద్రంలోని బీజేపీ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ మండడి రామచంద్రారెడ్డి ఆరోపించారు. శనివారం కనగల్ మండల పరిధిలోని బుడమర్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ మురళీధర్ గౌడ్, మారయ్య, శ్రీను, కాడింగు వెంకన్న, సింగం పెద్దలు పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించాలి

కట్టంగూర్: నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. శనివారం సీపీఎం నాయకులతో కలిసి కట్టంగూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, జాల రమేష్, కట్ట బక్కయ్య, చెరుకు లింగయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కేతేపల్లి : మండల కేంద్రంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా ఆదివారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ గాబ్రియేల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం : మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు గుండ్లపల్లి వెంకటయ్య ఇటీవల వడదెబ్బకు గురై మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చాడ సురేశ్‌రెడ్డి, చాడ రమేశ్‌రెడ్డి శనివారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట తిరుమలరాయునిగూడెం మాజీ సర్పంచ్ గౌర వీరయ్య, పార్టీ నాయకులు పరమేశ్, సైదులు, జీడికల్లు, మోష ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నల్లగొండ: నల్లగొండ మండలంలో శనివారం రసూల్ పురం, ఖాజీరామారం, కొత్తపల్లి, చందన పల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న మోహన్ రెడ్డి

రామగిరి(నల్లగొండ): ఖాజీరామారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు నకిరేకంటి సైదులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మర్రిగూడ: మండల పరిధిలోని కొండూరు, దామెర భీమనపల్లి, ఖుదాబక్షపల్లి గ్రామాల్లోని పలు పార్టీల కార్యకర్తలు శనివారం మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

నల్లగొండ: రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగేందుకు, లోక్‌సభలో తెలంగాణ వాణి వినిపించడానికి బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన నల్లగొండలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాలే శరణ్యారెడ్డి, కొంగరి సైదులు, నిమ్మనగోటి శ్రీనివాస్, మేడి నర్సింహ, కట్లకుట్ల పెద్దులు, పేర్ల అశోక్, ముశం దశరథ పాల్గొన్నారు.

కృష్ణారెడ్డికి మద్దతుగా ర్యాలీ

కనగల్: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ కరీంపాష కోరారు. శనివారం కనగల్ మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ఎంపీటీసీ పాలకూరి సైదులు, దోమలపల్లి యాదగిరి, నక్కల రమేష్, రాయల గిరి, నక్క తిరుపతి, కిషన్, శంకర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ: ప్రచారం నిర్వహిస్తున్న సత్యనారాయణ